01ATP28F_01ATP28F.qxd 28-08-2024 PM 10:44 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 29 ఆగస్టు 2024 పేజీలు : 04

జలవనరుల శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో కలసి మంత్రి రామానాయుడుతో చర్చలు
- ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి 124 కోట్ల ఇవ్వాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల

మంత్రిని సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎంఎస్.రాజులు

అనంతపురం అర్బన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో గత దశాబ్దాలుగా సమస్యగా మారిన నడిమి వంక ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి అడుగులు వేస్తున్నారు. రక్షణ గోడ నిర్మాణానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిశారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలోని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతో కలిసి ఈ అంశం గురించి వివరించారు. అనంతపురం నగరంతోపాటు రాప్తాడు నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో మరువ వంక, నడిమి వంకలకు పెద్ద ఎత్తున నీరు వస్తోందన్నారు. దీని వలన వరద నీరు కాలనీల్లోకి చొచ్చుకెళ్లి చాలా ఇళ్లు నీట మ ఉనుగుతున్నాయన్నారు. ఇప్పటికే ఇలాంటి పరిస్థితి ఇటీవల రెండు సార్లు జరిగిందన్నారు. అందుకే ఈ రెండు కాల్వల చుట్టూ ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలన్నారు. ఇందుకోసం మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్లు, అంచనా వేసిన నివేదికను మంత్రికి అందజేశారు. మొత్తం 124.02 కోట్ల రూపాయల వరకు రక్షణ గోడ నిర్మాణానికి అవసరం అవుతుందన్నారు. ఈ మొత్తాన్ని మంజూరు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రిని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. ఇందుకు నిధులు విడుదలయ్యేలా చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన నగర ప్రజలకు చాలా సమస్యలు వచ్చాయన్నారు. వంకలపై ఆక్రమణలు వలన నీరు ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వరదలు వచ్చినప్పుడు కాలనీలు నీట మ ఉనిగాయని ఆ రోజు కనీసం పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. రక్షణ గోడ నిర్మిస్తామని మాటలు చెప్పి ఆ తర్వాత కనీసం చర్యలు తీసుకోలేదన్నారు. కచ్చితంగా నడిమి వంక, మరువ వంకల చుట్టూ రక్షణ గోడ నిర్మిస్తామని, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని దగ్గుపాటి స్పష్టం చేశారు.

రసాభాసగా కౌన్సిల్ సమావేశం

- కౌన్సిల్‌ను వాయిదా వేసి వెళ్లిపోయిన చైర్‌పర్సన్ ఎన్.భవాని - వీగిపోయిన స్టాండింగ్ కౌన్సెల్ ఎన్నిక

కమీషనర్‌తో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

వైసిపి, టిడిపి కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్న దృశ్యం

గుంతకల్లు, ఆగస్టు 28 ప్రభాతవార్త

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశపు భనవంలో చైర్‌పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సాధారణ సమావేశం ప్రారంభమైంది. అజెండాలోని 12 అంశాలకు సంబంధించిన చర్చ జరిగింది. తాగునీటి సమస్య, శానిటేషన్, కుక్కల బెడద, ప్రధానంగా కసాపురంకు వెళ్లే ప్రధాన రహదారితో పాటు బీరప్ప సర్కిల్‌లోని రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా వుందని టిడిపి కౌన్సిలర్లు కృపాకర్, పవన్‌కుమార్‌గౌడ్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఇదిలా వుండగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ ఎన్నిక ఆమోదమే అజెండాగా వచ్చిన టిడిపి కౌన్సిలర్లు, నాయకులకు భంగపాటు తప్పలేదు. టిడిపి కౌన్సిలర్ కృపాకర్ తమ పార్టీ తరుపున స్టాండింగ్ కౌన్సెల్‌గా న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి పేరును ప్రతిపాదించారు.

తమకు మెజార్టీ సభ్యుల మద్దతు వుందని కౌన్సెల్‌గా ఏకగ్రీవం చేయాలని కోరారు. వైసిపి తరుపున సి.గోపాలకృష్ణను ప్రతిపాదిస్తూ కౌన్సిలర్లు లింగన్న, జెసిబి చాంద్‌బాషలు తెలిపారు. ఇరుపార్టీలకు ఇద్దరు కౌన్సిలర్లు తేడా వుండడంతో తమకు మద్దతు ఇచ్చే కౌన్సిలర్ నాగరత్న ఆరోగ్యం బాగలేదని ఆమె కార్యాలయం కింద వుందని అవసరమైతే వీడియోకాల్ ద్వారా ఆమె మద్దతు తెలియచేస్తామని టిడిపి కౌన్సిలర్లు చైర్‌పర్సన్‌కు తెలిపారు. అలా కుదరదని ఆమె తెలిపారు. మధ్యలో కో ఆప్షన్ మెంబర్ రాజశేఖర్ కలుగచేసుకుని మాట్లాడే ప్రయత్నం చేయగా నీకు ఓటు హక్కు లేనప్పుడు ఎందుకు మాట్లాడుతున్నావని టిడిపి కౌన్సిలర్లు అడ్డుతగిలారు. దీంతో మాటామాటా పెరిగి కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుని సమావేశం రసాభాసగా మారింది. చైర్‌పర్సన్ భవాని కలుగచేసుకుని కౌన్సిల్‌ను వాయిదా వేసి వెళ్లిపోయారు. దీంతో స్టాండింగ్ కౌన్సెల్ ఎన్నిక వీగిపోయినట్లు అయింది. మెజార్టీ సభ్యుల మద్దతు వుండి కౌన్సెల్ ఎన్నిక ఏకగ్రీవం చేసుకోలేకపోవడంతో టిడిపి నాయకులు, కౌన్సిలర్ల ముఖాల్లో తీవ్ర నిరుత్సాహం కనబడింది. ఎన్నికను ఎలాగైనా ఏకగ్రీవం చేసుకోవాలని కమీషనర్ వెంకటరమణయ్యను కోరారు. చైర్‌పర్సన్ ఆమోదం లేనిదే నేను ఏమిచేయలేనని కమీషనర్ చేతులెత్తారు. చివరికి ఎమ్మెల్యే గుమ్మనూర్ జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి తమ పార్టీ నాయకులతో కలిసి కౌన్సిల్ హాల్‌లోకి వచ్చి కమీషనర్‌తో మాట్లాడే ప్రయత్నం చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో వెనుతిరగాల్సి వచ్చింది. కౌన్సెల్ కోసమే ముఖ్యపనులు వాయిదా వేసుకుని సమావేశానికి వచ్చినా ఫలితం తేలకపోవడంతో కొంత మంది టిడిపి నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

నమోదులో తారుమారు..రైతుల మధ్య తకరారు..!

- వ్యవస్థ లోపం..అవస్థలు అధికం..! - రెవెన్యూ సేవలు భారమై..లోకాయుక్తే మార్గమై..!

యాడికి(తాడిపత్రి), ఆగస్టు 28, ప్రభాతవార్త

రెవెన్యూ అధికారుల పొరపాట్ల కారణంగా సామాన్య రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్దల నుంచి సంక్రమించిన పట్టా భూములను ఇతరుల పేర్లతో నమోదు చేయడంతో అత్యవసర సమయాల్లో అమ్ముకోలేక, కొనలేక అవస్థలు పడుతున్నారు. తమ భూముల వివరాల నమోదును అధికారులు తారుమారు చేయడంతో రైతుల మధ్య తకరార్లు తలెత్తుతున్నాయి. తప్పులు సరిదిద్దాలని బాధితులు ఏళ్ల తరబడి అధికారులకు మొరపెట్టుకుంటున్నా దరఖాస్తులన్నీ బుట్టదాఖలవుతున్నాయే గాని పరిష్కారం కనిపించడం లేదు. పరిష్కారం కనుచూపు మేరలో కనిపించకపోవడంతో చేసేదిలేక కొందరు రైతులు 'లోకాయుక్త'ను ఆశ్రయించాల్సి వచ్చింది. అధికారులందరికీ ఈ విషయం తెలిసినా పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో సామాన్య రైతులకు తిప్పలు తప్పడం లేదు.

మిగతా 3లో...

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను కలిసిన ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీని కలిసిన తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి

అనంతపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త బ్యూరో

తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి బుధవారంజిల్లా కేంద్రమైన అనంతపురంలోని బిజి బిజీగా గడిపారు. ప్రధానంగా జిల్లా ఎస్పీ జగదీష్, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌ను వేర్వేరుగా, కలిసి పలు సమస్యలను చర్చించారు. మర్యాద పూర్వకంగా కలిశారని చెబుతున్నప్పటికీ వివాదంగా మారిన తాడిపత్రి శాసనసభ నియోజకవర్గంలో ఇసుక తరలింపు విషయం ప్రధానంగా వారి మధ్య చర్చ ఉంటుందని తెలుస్తోంది. ఒకవైపు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి ఇసుక తరలింపు విషయంలో రెండుసార్లు వీడియో హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. ఇసుక తరలింపు వారిపై కేసు నమోదు చేయాలని చెప్పినప్పటికీ సిఐ లక్ష్మికాంత్‌రెడ్డి వినలేదని ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి బుధవారం నిరసన వ్యక్తం చేయడం ఆ తర్వాత సిఐ సారీ చెప్పడం వివాదం సమస్య పోయింది. ఈ నేపథ్యంలో గురువారం జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేకంగా తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి కలిసి చర్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది ఇలా ఉండడగా జిల్లా ఎస్పీని కలిసి వచ్చిన తర్వాత బయట మీడియా ప్రతినిధులతో ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రిప్రాంతంలో ఇసుక దందాను కొనసాగించే ప్రసక్తి లేదన్నారు. ఇసుక తరలింపు వారిపై తగిన చర్యలు తీసుకోవాలని నెల రోజుల నుంచి తాడిపత్రి పోలీసులు చెబుతున్నపటికీ పట్టించుకోలేదన్నారు. తమ దగ్గర ఉన్న యువకులే స్వయంగా ఇసుక తరలించే వాహనాలను పట్టుకుని స్టేషన్ వారికి అప్పగించిన తాడిపత్రి రూరల్ సిఐ లక్ష్మి కాంత్‌రెడ్డి పట్టించుకోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము స్టేషన్‌కు పట్టించిన వాహన దారులపై కేసులు పెట్టకపోగా రాజీకి రమ్మని పిలిపించడం ఏంటిది అని ఆయన ప్రశ్నించారు. ఇసుక అక్రమంగా తోలే లారీలను పట్టించిన వారిపై కేసులు నమోదు చేయనందున నేను పోలీస్‌స్టేషన్‌వద్దకు వెళ్లి నిరసన చేయాల్సి వచ్చిందని ఆయన వివరించారు.

టమోటా రైతులకు సబ్సిడీలు ఇవ్వండి

కలెక్టర్‌కు, ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

- పందిరి పద్ధతిలో సాగే టమోటా రైతులకు ప్రధాన పరిష్కారం
- రేషన్ షాపుల్లో బఫర్‌ని జీరో చేయండి..
- జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కి ఎమ్మెల్యే సునీత వినతి
- జిల్లా ఎస్పీతో భేటి.. లా అండ్ ఆర్డర్‌కి సహకరిస్తామన్న సునీత

అనంతపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త బ్యూరో

టమోటా రైతులను ఆదుకోవాలంటే.. పందిరి పద్ధతిలో సాగుచేయడమే ప్రధాన పరిష్కారమని, ఇందు కోసం ప్రభుత్వం నుంచి సబ్సిడీలు ఇవ్వాలని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పరిటాల సునీత కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను సునీత వారికి వివరించారు. ఇందులో ముఖ్యంగా టమోటా రైతులు ఎదుర్కొంటున్న అంశాల గురించి, ప్రస్తావించారు. టమోటా ధరలు హెచ్చు తగ్గులు ఉండటం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఇందుకు పరిష్కారంగా నిపుణులు మూడు ప్రధానమైన సూచనలు చేస్తున్నట్టు చెప్పారు. మొదటిది సాహో

మిగతా 3లో...

ఇకపై రైతులు విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు

- ప్రధానమంత్రి కుసుం స్కీమ్ యోజన - హిందూపురం ఇఇ భూపతి వెల్లడి

వివరాలు వెల్లడిస్తున్న ఇఇ భూపతి

హిందూపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఇక రైతులు కూడా విద్యుత్ ఉత్పత్తి దారులుగా మారే బృహత్ పథకానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పిఎం కుసుమ్ (ప్రధానమంత్రి కిసాన్ ఉర్జ సురక్ష ఇవం ఉత్తాన్ మహాభియాన్) పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పథకాన్ని చేపట్టినట్లు హిందూపురం విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ డి.భూపతి వెల్లడించారు. స్థానిక డివిజన్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వినియోగ్గంలో లేని పొలంలో ఈ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చన్నారు. వర్షాభావం లేదా పంటలు పెట్టకుండా వదిలేసిన పొలంలో సోలార్ ప్లాంట్లను రైతులు ఏర్పాటు చేసుకుంటే ఆర్థికంగా వారికి ఉపాధి లభించడంతో పాటు విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంలో కూడా భాగస్వాములు అవుతారన్నారు. కనీసం రెండు ఎకరాలు వుంటే 500 కిలో వాట్స్, 4 ఎకరాలు వుంటే ఒక మెగా వాట్స్ (5 వేల యూనిట్లు) ఉత్పత్తి అవుతుందని రైతులు వారి స్థలం ఆదారంగా ఒకటి లేదా రెండు మెగా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చన్నారు. ప్రతి నెలా ఉత్పత్తి చేసిన విద్యుత్ ఎంత అన్నది ప్రత్యేక మీటర్లలో నమోదవుతుందని దాని ఆధారంగా ప్రతి నెలా ఆ రైతుకు డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై పథకాన్ని రైతులకు అందిస్తోందని ఈ సువర్ణ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. మరోవైపు సహకార సంఘాలు, ద్వాక్రా సంఘాలు కూడా ముందుకు వచ్చి తమ ప్రాంతాల్లో ఏదేని రైతుకు చెందిన పొలం లీజుకు తీసుకుని కూడా పిఎం కుసుమ్ విద్యుత్ ఉత్పత్తి యోజన పథకం వినియోగించుకోవచ్చన్నారు. ముఖ్యంగా ఒకసారి ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్లు 30 ఏళ్ల వరకు మన్నిక వుంటుందన్నారు. ప్లాంట్ల ఏర్పాటుకు లోన్లు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు వచ్చాయని, 7,8 ఏళ్లలోనే వచ్చే ఆదాయం ద్వారా లోన్ క్లియర్ చేసుకోవచ్చన్నారు. స్థానికంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను అందుబాటులో వున్న సబ్‌స్టేషన్‌ల ద్వారా తిరిగి అదే పరిసర ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వడానికి దోహదం చేస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి నెలా రైతుకు ఆదాయం వచ్చేలా రూపొందించిన ఈ పథకం వినియోగించుకుని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పెన్షన్ల పంపిణీ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం

- 1వతేదీ ఉదయం 6 నుండే పెన్షన్ల పంపిణీ మొదలు కావాలి - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఆగస్టు 1వతేదీన ఉదయం 6 గంటల నుండి ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ మొదలు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ గురించి డిఆర్‌డిఎ పిడి, డిపిఒ, ఆర్డీఒలు, ఎల్‌డిఎం, బ్యాంకు అధికారులు, ఎంపిడిఒలు, ఏపిఎంలు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అప్రమత్తంగా వుండాలన్నారు. గత నెలలో పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో మూడవ స్థానంలో వున్నామని, ఈ కార్యక్రమంలో భాగస్వాములైన అందరికి ధన్యవాదాలు తెలిపారు. కానీ 6 గంటలకు మొదలు కావాల్సిన ఫించన్ పంపిణీ కొన్ని ప్రాంతాల్లో 9 గంటలకు మరికొన్ని ప్రాంతాల్లో 10 గంటలకు మొదలు కావడం జరిగిందని, కానీ ఈ సారి అలా కాకుండా ప్రతి ఒక్కరూ 6 గంటలకే పెన్షన పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టాలని ఆదేశించారు. నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం నియోజకవర్గం, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. సజావుగా పెన్షన్ల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం బయోమెట్రిక్ డివైజ్, యాప్‌లో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సెప్టెంబర్ 1వతేదీనే మొదటి రోజు వంద శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఎక్కడా చిన్నపొరపాటు జరగడానికి వీలులేదన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివనారాయణ్‌శర్మ, డిపిఒ ప్రభాకర్‌రావు, డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, ఆర్డీఒలు, ఎంపిడిఒలు, ఎల్‌డిఎం, బ్యాంకు అధికారులు, ఏపిఎంలు, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర క్షేత్రస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి..ప్రాణాంతకంగా మారి..!

- ఒకే రోజు మూడు ప్రాణాలు బలి -రూరల్ పరిధిలో ఒకరు, పప్పూరు పరిధిలో ఇద్దరు

ప్రమాదస్థలిలో విదారకంగా మృతదేహాలు

ప్రమాదంలో మరణించిన వడ్డె శ్రీనివాసులు, రాజేష్

తాడిపత్రి,ఆగస్టు 28,ప్రభాతవార్త

గుత్తి-తాడిపత్రి-కడప జాతీయ రహదారి బుధవారం ప్రాణాంతకంగా మారింది. గుత్తి-తాడిపత్రి మధ్యన పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి టోల్‌గేట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తాడిపత్రి రూరల్ పరిధిలోని ఆర్జాస్ స్టీల్ కంపెనీ సమీపంలో జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. తాడిపత్రి మండలం బోడాయిపల్లికి చెందిన పుల్లమ్మ కొడుకు వివేకానంద(18) తాడిపత్రిలోని భవన నిర్మాణ పనులకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న స్కార్పియో వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. యాడికికి చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాసులు(33), నాయనపల్లికి చెందిన బేల్దారి వడ్డే రాజేష్(33)లు తాడిపత్రి వైపు నుంచి యాడికికి ద్విచక్ర వాహనంలో వస్తున్నారు. పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి టోల్‌గేటు-రైల్వేగేటు మధ్యకు రాగానే ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరి మృతదేహాలు ఒకదానిపై ఒకటి పడిపోవడం, జోరున వర్షం కురుస్తుండటంతో మొదట ఆనవాళ్లు గుర్తించడం కష్టంగా మారింది. స్థానికుల సహకారంతో పోలీసులు ఎట్టకేలకు వివరాలు కనుక్కొని కుటుంబ సభ్యులకు సమాచారం చేరేవేశారు. యాడికికి చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాసులుకు ఆరేళ్ల తర్వాత కలిగిన ఆరు నెలల బిడ్డ, భార్య ఉన్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఆగస్టు 28 ప్రభాతవార్త

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1వ తేదీన పింఛన్ల పంపిణీ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు తదితర అంశాలపై చర్చించినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.

సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

02ATP27_02ATP27.qxd 28-08-2024 PM 10:06 Page 1

కనకదాసు విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

- ఎమ్మెల్యే సురేంద్రబాబును కోరిన కురుబ సంఘం ఎంప్లాయీస్ యూనియన్

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గంలో కనకదాసు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని బుధవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుని కలిసి వినతిపత్రం అందజేశారు. కురుబ సంఘం ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు, గత ఐదు సంవత్సరాలుగా కనకదాసు విగ్రహ ఏర్పాటుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఫలితం లేదని మీరు చొరవ తీసుకొని విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు, మున్సిపల్ కమిషనర్‌కు విషయం తెలియజేసి, కనకదాసు విగ్రహ ఏర్పాటుకు అనువైన ప్రదేశాన్ని చూడాల్సిందిగా ఆయన తెలియజేశారు.

దాతల సహకారంతో విద్యార్థికి కంటి శస్త్ర చికిత్స

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

కంటి శస్త్ర చికిత్స అనంతరం బాలుడు

మండలంలోని ముదిగల్లులో వంశీ అనే విద్యార్థికి రెండు కళ్లు కంటిచూపు కోల్పోవడంతో ఆంధ్రబ్యాంక్ ఉద్యోగి శస్త్ర చికిత్స చేయించడానికి నేనుంటాను అని ముందుకు వచ్చారు. ఆ గ్రామస్తులు అన్ని మా గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తండ్రిని కోల్పోయి, తల్లి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. సమాచారం తెలుసుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు లోకేష్ చికిత్సకు అవసరమైన డబ్బును సమకూర్చుతానని విద్యార్థి వంశీఈకి కళ్లు ఆపరేషన్ చేయించుకోవాలని సూచించడంతో తిరుపతిలోఓ ప్రైవేట్ ఆసుపత్రిలో విద్యార్థి చికిత్స చేయించారు. తమ కుమారుడి కళ్లు కోల్పోకుండా శస్త్ర చికిత్స చేయించడానికి సహకరించిన దాతకి విద్యార్థి తల్లి, బంధువులు ధన్యవాదాలు తెలిపారు.

యలగలవంక తాండాలో హత్య

బెలుగుప్ప, ఆగస్టు 28 ప్రభాతవార్త

హత్యకు గురై మృతి చెందిన తిప్పేస్వామి

మండల పరిధిలో యలగల వంక తాండాలో తిప్పేస్వామినాయక్ (52)ను హత్య చేసినట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైందని ఎస్ఐ శివ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. తాండాలో మారెమ్మ పండుగ ఉత్సవ కార్యక్రమం జరిగిన సమయంలో మంగళవారం రాత్రి 11:30 కుటుంబ సభ్యులే ఈ దారుణానికి ఒడిగట్టినట్లుగా ప్రాథమిక విచారణలో తేలిందని, వెంటనే కేసు నమోదు చేసుకుని తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమానికి హాజరైన కాలవ భరత్...

గుమ్మఘట్ట, ఆగస్టు 28 ప్రభాతవార్త:

వధూవరులను ఆశీర్వదిస్తున్న కాలవ భరత్...

మండల పరిధిలోని కలుగోడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్ల గోవిందప్ప మనవరాలు వివాహ కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు, యువ నాయకుడు కాలవ భరత్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరైన కాలవ భరత్ వివాహ పెద్దలు, గ్రామ తెదేపా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలువ సన్నన్న, గ్రామ తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకం కొరకు దరఖాస్తులు చేసుకోండి

- ప్రిన్సిపల్ ఆంజినేయులు...

కణేకల్లు, ఆగస్టు 28 ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్‌కళాశాల కణేకల్లు నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు జువాలజీ సబ్జెక్టును భోధించుటకు ఎంఎస్‌సి జువలాజీ అర్హతకలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజినేయులు ఒకప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ ఆగస్టు 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల కణేకల్లు ప్రిన్సిపల్ ఇ.ఆంజినేయులు తెలిపారు. గౌరవ వేతనం నెలకు రూ.10వేలు, మరిన్ని వివరాలకు ఈ క్రింద కనబరించిన ఫోన్ నెంబర్లు 7780405121, 9949237426 లను సంప్రదించాల్సిందిగా ప్రిన్సిపల్ ఆంజినేయులు తెలిపారు.

హిందూ పరిరక్షణ కోసమే.. విశ్వహిందూ పరిషత్ పుట్టింది

-గోరంట్లో విశ్వహిందూ పరిషత్ 60 ఏళ్ల సమ్మేళనం

-హాజరైన జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, వేదవ్యాస్

గోరంట్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న విహెచ్‌పి జిల్లా నాయకులు

విశ్వహిందూ పరిషత్ హిందూవుల పరిరక్షణ కోసమే పుట్టిందని నాటి 60 ఏళ్ల ప్రయాణం హిందూ సాంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తుందని విశ్వహిందూపరిషత్ అగ్ర నాయకులు వేదవ్యాస్ పేర్కొన్నారు. గోరంట్ల పట్టణంలోని చిత్రావతి నది ఒడ్డున వున్న మల్లాలమ్మ దేవాలయం ప్రాంగణంలో విశ్వహిందూపరిషత్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూపరిషత్ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలకు విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, పెనుకొండ వేదవ్యాస్, జిల్లా ప్రఖండ బైసాని శ్రీనివాస్‌గుప్తా, మండల ప్రఖండ అన్నపూర్ణ ఆదినారాయణ, దేవిస్వామి, తదితరులు హాజరయ్యారు. విశ్వహిందూపరిషత్ అంటే సనాతన ధర్మ రక్షణ, గోవధ రక్షణ, హిందూ మాతృమూర్తుల పరిరక్షణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అమడగూరు, ఒడిసి, గోరంట్ల మండలాలకు చెందిన విహెచ్‌పి సభ్యులతో పాటు మెదక్‌కు చెందిన శాంతానందస్వామి, ఓంప్రకాష్, మండల కార్యదర్శి రమేష్, వెంకటేష్‌బాబు, పులేరు హరి, నాగమణి, విజయలక్ష్మి, మంజుల భారతి, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ సందీప్ ఆహ్వానం మేరకు విందులో పాల్గొన్న ఎంఎల్ఎ

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 28 ప్రభాతవార్త,

విందులో పాల్గొన్న ఎంఎల్ఎ

మండలంలోని నాగిరెడ్డిపల్లిలో మారెమ్మ జాతర సందర్భంగా విందు ఏర్పాటుచేసిన నాగిరెడ్డిపల్లి సర్పంచ్ నందీప్, మాజి జడ్‌పిటీసి గంగమ్మ, మాజి కన్వినర్ వెంకటేశులు ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం ఎంయల్ఎ అమిలినేని సురేంద్రబాబు భుధవారం విందులో పాల్గొన్నారు. విందుకు మండంలోని అన్ని గ్రామాల ముఖ్యనాయకులు విందులో పాల్గొన్నారు. అనంతరం మండల నాయకులతో మండల సమావేశం నిర్వహించారు.

పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్న... బండి....

డి.హీరేహాళ్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో బండి....

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమతి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొని ఆశీస్సులు అందించారు. బుధవారం ఆయన ఆ సేవాసమితి ఉపాధ్యక్షులు మలకన్న, వాల్మీకి యూత్ హరీష్‌కుమార్‌లతో కలిసి బడిగే బాగ్యలక్ష్మి, ఎర్రిస్వామి దంపతుల ఆహ్వానం మేరకు బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు గ్రామంలోని పాండురంగస్వామి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు వన్నూరుస్వామి, విశాలాక్షిలను ఆశీర్వదించారు. అనంతరం కేడిమినాగరాజు లక్ష్మిదేవిల పిలుపుమేరకు రాయదుర్గం మండలంలోని 74ఉడేగోళం సమీపంలోని మద్దానేశ్వరస్వామి కళ్యాణమండపంలో జరిగిన వివాహ కార్యక్రమంకు హాజరై నూతన దంపతులు పూజారాణి, శ్రవణ్‌కుమార్‌లను దీవించారు. అనంతరం రాయదుర్గం పట్టణానికి చెందిన పద్మావతి రాజేంధర్‌రెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకొని వారి అతిత్యం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ దాంపత్య జీవితం కలకాలం హాయిగా సాగిపోవాలని, ఎలాంటి కలహాలకు తావివ్వకుండా సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, కొలగల్ రుద్ర, రాయుడు తదితరులు ఉన్నారు.

అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోండి....

రాయదుర్గం, ఆగస్టు 28 ప్రభాతవార్త:

రాయదుర్గం పట్టణంలోని కణేకల్లు రోడ్డులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వోకేషనల్ గ్రూప్ అకౌంటింగ్ అండ్ టాక్సేషన్(ఏ అండ్ టి) గ్రూప్ నందు అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆశక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రధాన చార్యులు కే.వీరేష్ బుధవారం ఓ ప్రకటలో పేర్కొన్నారు. ఈ నెల 31వ తేదీ సాయంకాలం 5గంటల లోపు కళాశాల కార్యాలయం నందు తమ దరఖాస్లును అందజేయాలని, దీనికి ఎంకామ్ టాక్సేషన్ విద్యార్హత కలిగి ఉండాలన్నారు. పీహెచ్డీ కూడా ఉంటే ఫస్ట్ ప్రిఫెరెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు 01-09-2024సోమవారం ఉదయం 10గంటలకు కళాశాలలో ఇంటర్వూలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

యువత రాజకీయాల్లోకి రావాలి....

రాయదుర్గం రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

రాష్ట్ర టిడిపి అధ్యక్షునితో మాట్లాడుతున్న బిఎం.నాదల్

మంగళగిరిలో ఉన్న జాతీయ టిడిపి కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌యాదవ్‌ను బుధవారం ఉదయం యువ మైనార్టీ టిడిపి నాయకులు బి.ఎం. నాదల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని, సమాజంలో సేవా భావం కలిగినప్పుడే నాయకుడిగా ఎదుగుతాడని, పార్టీల్లో బిన్నత్వంలో ఏకత్వంగా కుల వివక్ష లేకుండా, రాగద్వేషాలు లేకుండా, ఐకమత్యంతో ప్రతి కార్యకర్త ఉన్నప్పుడే రాజకీయ నాయకుడిగా ఎదుగుతారన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, యువ కార్యకర్తలు ఉత్సాహంగా రాజకీయాలు చేయాలని అన్నారు. 2024లో నిర్వహించిన ఎన్నికల్లో రాయదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదేశాలతో మహా కూటమి సిద్దాంతాలను ప్రజల్లో తీసుకెళ్లినందుకు నాదల్‌ను అభినందించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

గుత్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త

విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి మండల పరిసర గ్రామాల విద్యార్థుల సౌకర్యార్థం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు వినోద్, వెంకటనాయక్, లక్ష్మీప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం విద్యార్థి సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని కొనసాగించాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ధనూష్, విజయ్‌కుమార్, కోశాధికారిగా బాబులతో పాటు 20 మందితో కమిటీ ఏర్పాటైంది.

గుత్తిలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న సంఘం అధ్యక్షులు నాగరాజు

గుత్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో ప్రజలు, రైతుల సౌకర్యార్థం ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కమ్మ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బోర్‌వెల్ నాగరాజు డిమాండ్ చేశారు. గత 30 సంవత్సరాలుగా అగ్నిమాపక కేంద్రం కేవలం ప్రతిపాదనలకే పరిమితమైందన్నారు. స్థానిక మార్కెట్‌యార్డు ప్రాంగణంలో కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించినప్పటికి ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదం జరిగితే గుంతకల్లు నుండి ఫైర్‌ఇంజన్ రావాల్సి వస్తుందని అప్పటికే పుణ్యకాలం కాస్తా పూర్తయి జరిగే నష్టం జరిగిపోతుందన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి స్థానికంగా ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సినీనటి భాగోతం కేసులో సజ్జల పాత్రపై దర్యాప్తు చేయాలి

-టిడిపి జిల్లా అధ్యక్షులు

హిందూపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు అంజినప్ప

మొవ్వ వైసిపి నాయకుడు, ముంబాయి సినీనటి భాగోతం కేసును దర్యాప్తు జరపాలని ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఏంటో తెలియాలని శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజనప్ప డిమాండ్ చేశారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్డే అంజనప్ప మాట్లాడుతూ పోలీసుస్టేషన్‌ను జగన్ తన పాలనలో దుర్వినియోగం చేసినట్లుగా దేశ వ్యాప్తంగా ఏ ముఖ్యమంత్రి దుర్వినియోగం చేసి వుండరని అభిప్రాయపడ్డారు. మొవ్వ ప్రాంతానికి చెందిన వైకాపా నాయకునికి, బాలివుడ్ సినీ నటికి మధ్య జరిగిన చీకటి భాగోతానికి ఆనాడు అన్నీ తానై సజ్జల కథ నడిపినట్లు తెలుస్తోందని కాపాడటానికి సజ్జల చాలా తాపత్రయ పడ్డారు. ఆ నటిపై దొంగ కేసు పెట్టి ముంబాయి నుండి విజయవాడకు తీసుకురండని పోలీసులను ఆదేశించడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడంలేదు. పోలీసు కమీషనర్ రాణా అంతగా స్పందించి, చిన్న కేసులో ముద్దాయి అయిన ఆమెను విమానంలో ముంబాయి వెళ్లి అరెస్ట్ చేసి తీసుకుని రావాల్సిన అవసరం లేదన్నారు. ఈ కేసు విచారణకు ప్రత్యేక టీం ఐపిఎస్ అధికారి విశాల్ గన్ని నేతృత్వంలో విమానంలో ఆ నటి వద్దకు వెళ్లడంలో ఏదో మతలబు దాగుందన్నారు. మహిళలను కించపరచే కేసులో సజ్జల ఏంట్రీ ఏమిటని ప్రజల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయన్నారు. మొవ్వలో సంఘటన జరిగితే ఇబ్రహీంపట్నంలో కేసు రిజిష్టర్ చేయడం వింతగా వుందని ఇదంతా సజ్జల హనీ ట్రాప్ అని విమర్శించారు. ఈ బూతు భాగోతానికి సజ్జల క్యాప్టెన్ అనే అనుమానానికి తావిస్తోంది. మహిళా కమీషన్ అధ్యక్షురాలు మౌనంగా వుండడంలో అర్థంలేదు. కావునా మహిళా కమీషన్ ఈ కేసును సజ్జల పాత్రపై కూడా ప్రశ్నించాలన్నారు. సంబంధిత వైసిపి నాయకుని అరెస్ట్ చేసి సజ్జలపై కూడా వెంటనే దర్యాప్తు చేపట్టాలని సిఎంను కోరుతున్నట్లు చెప్పారు.

పట్టణంలో కార్డెన్‌సర్చ్

హిందూపురం టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

పట్టణంలోని త్యాగరాజునగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో బుధవారం హిందూపురం డిఎస్‌పి మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాతనేరస్తులు, రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అక్రమ మద్యం విక్రయించే నివాసాలతో పాటు అనుమానాస్పద నివాసాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రికార్డులు లేని నాలుగు ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మహేష్ మాట్లాడుతూ గొడవలు, అల్లర్ల జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఒకటవ పట్టణ సిఐ రాజగోపాల్‌నాయుడు, రెండవ పట్టణ సిఐ కరీం, రూరల్ సిఐ జనార్ధన్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనల మేరకే అంగన్‌వాడి వర్కర్‌కు అదనపు బాధ్యతలు

-ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేశాం

-గోరంట్లలో సోమందేపల్లి సిడిపిఒ అనూరాధ వెల్లడి

గోరంట్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త

పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఒ

మండలంలోని కమ్మవారిపల్లి అంగన్‌వాడి కేంద్రం నిర్వహణ బాధ్యతలు చుండూరువాండ్లపల్లి అంగన్‌వాడి వర్కర్ దశాబయమ్మకు నిబంధనల ప్రకారమే అప్పగించామని సోమందేపల్లి సిడిపిఒ అనూరాధ తెలిపారు. కమ్మవారిపల్లి అంగన్‌వాడి వర్కర్ మృతి చెందడంతో కేంద్రం మూతపడకుండా ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. గోరంట్లలోని ఎంఆర్‌సిలో బుధవారంన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిడిపిఒ పాల్గొన్నారు. కమ్మవారిపల్లి అంగన్‌వాడి కేంద్రం విషయంలో వస్తున్న కథనాలపై ఆమె వివరణ ఇచ్చారు. కమ్మవారిపల్లి అంగన్‌వాడి వర్కర్ ఆకస్మిక మృతితో అక్కడి కేంద్రం మూతపడకుండా లబ్దిదారులకు పోషకాహారం ఆగిపోకుండా వుండేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా స్థానికంగా వుండే మరో వర్కర్‌కు అదనపు బాధ్యతలు అప్పగిద్దామనుకుంటే తన ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆమె ఆసక్తి చూపలేదన్నారు. ఈ పరిస్థితిలో కమ్మవారిపల్లిలో వుంటున్న చుండురువాండ్లపల్లిలోని పనిచేస్తున్న అంగన్‌వాడి వర్కర్ బయమ్మకు కమ్మవారికిపల్లి కేంద్రానికి సంబంధించి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ అప్పటి పిడి జారీ చేసిన ఉత్తర్వులను అందచేశారన్నారు. ఈ నేపథ్యంలో తనను చుండూరువాండ్లపల్లి నుండి కమ్మవారిపల్లి కేంద్రానికి బదిలీ చేయాలని అంగన్‌వాడి వర్కర్ దశా బయమ్మ గతంలో స్పందనలో అర్జీ ఇచ్చుకున్నారని గుర్తు చేశారు. పరిశీలించి న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్ శ్రీసత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పిడిని ఆదేశించినట్లు తెలిపారు. పిడి ఆదేశాల మేరకు సిడిపిఒ, సూపర్‌వైజర్ క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్రంగా విచారణ చేసి నివేదికను కలెక్టర్‌కు పంపినట్లు తెలిపారు. 34 ఏళ్లుగా అంగన్‌వాడి వర్కర్‌గా పనిచేస్తున్న బయమ్మను చుండూరువాండ్లపల్లి నుండి కమ్మవారిపల్లికి బదిలీ చేసేందుకు అవకాశం, అర్హత వుందన్నారు. అయితే ఈ విషయం కలెక్టర్ పరిధిలో వుందని నిర్ణయం కలెక్టర్ ప్రకటిస్తారని వెల్లడించారు. ఇందులో సిడిపిఒ, సూపర్‌వైజర్ల పాత్ర ఏమి వుండదని నిబంధనల మేరకు అర్హత వున్న వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఆమె బదిలీని అడ్డుకుంటే కమ్మవారిపల్లి పోస్టు తమ వారికి వస్తుందన్న ఉద్దేశ్యంతో కొందరు ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు పుట్టిస్తున్నారని స్పష్టం చేశారు. కలెక్టర్, పిడి నిర్ణయం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని సిడిపిఒ అనూరాధ తెలిపారు. ఇదే మండలం బూగానిపల్లి అంగన్‌వాడి కేంద్రం వ్యవహారం ఏమి జరిగిందో తమకు తెలియదని అప్పట్లో తాము లేమన్నారు. తాము వచ్చాక ఎటువంటి వ్యవహారం జరగలేదని కేంద్రం నిర్వహణ సాఫీగా సాగుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్ రజిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాలవకు ఘన సన్మానం...

రాయదుర్గం, ఆగస్టు 28 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే కాలవను సన్మానిస్తున్న జిల్లా అర్చక సమాఖ్య బృందం.

రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు ఉమ్మడి జిల్లా అర్చక సమాఖ్య తరుపున బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు వైపి.ఆంజినేయులు, ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డిపల్లి రాజేష్, కమిటి సభ్యులు పూజారి ఆనంద్, మెచ్చిరి హనుమంతరాయుడు తదితరులు మాట్లాడుతూ సభ్యులుగా అధికారం చేపట్టాక మండలంలోని మెచ్చిరి సమస్యను పరిష్కరించడంతో పాటు రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాదాయశాఖ పరిధిలోని దూప,దీప నైవేద్య స్కీం కింద ఉన్న అన్ని దేవాలయాల అరనకులకు జీతాలను రూ.5వేల నుండి రూ.10వేలు మరియు సంవత్సరానికి రూ50వేలు పైబడి ఆదాయం ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు రూ.10వేల నుండి రూ.15వేలుకు పెంచి అర్చకులను ఆదుకోవడం జరిగిందన్నారు. కావున జిలాన్ల అర్చక సమాఖ్య తరుపున చిరు సత్కారం చేసినట్లు వారు పేర్కొన్నారు.

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ

కణేకల్లు, ఆగస్టు 28 ప్రభాతవార్త:

అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించిన దృశ్యం...

మండల పరిధిలోని మాల్యం గ్రామంలోని ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ దేవత వినరగహ ప్రతిష్టలో మూడు రోజులుగా హోమాలు, కలిశా పూజలు, కలిశా స్థాపన వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లాలెప్ప, వేలూరి మరియప్ప, హనుమాపురం సర్పంచ్ జయరాంచౌదరి, బిటి రమేష్, సుదర్శన్, శరభన్నగౌడ్, గాజుల విజయ్‌కుమార్, మాల్యం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి పూజలు నిర్వహించడానికి వస్తున్నఎమ్మెల్యే కాలవ

మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన దివాకర్‌రెడ్డి

రాయదుర్గం, ఆగస్టు 28 ప్రభాతవార్త:

బాధ్యతలు చేపడుతున్న కమీషనర్ దివాకర్‌రెడ్డి...

రాయదుర్గం మున్సిపాలిటి మున్సిపల్ కమీషనర్‌గా వి.దివాకర్‌రెడ్డి బుధవారం తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన కమీషనర్ వి.దివాకర్‌రెడ్డి పట్టణంలోని పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు పలువురు శాలువాలు వేసి, పుష్పగుచ్చంలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాయదుర్గం మున్సిపాలిటిలో కమీషనర్‌గా పనిచేస్తున్న కిషోర్ కడప సూపరిండెంట్‌గా బదిలీ అయ్యారు. ఎన్నికల సమయంలో దివాకర్‌రెడ్డి రాయదుర్గం నుంచి బదిలీ అవ్వగా తిరిగి రాయదుర్గం మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టారు.

క్షేత్ర స్థాయిలో సుమోటో క్యాస్ట్ వేరిఫికేషన్...

గుమ్మఘట్ట, ఆగస్టు 28 ప్రభాతవార్త:

వేరిఫికేషన్ చేస్తున్న అధికారులు

జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని 75వీరాపురం గ్రామంలో బుధవారం తహాసీల్దార్ శ్రీనివాసులు, విఆర్ఓ మాంతేష్ సుమోటో క్యాస్ట్ వేరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా తిరిగుతూ క్యాస్ట్ వేరిఫికేషన్‌లను నిర్వహించి పూర్తిచేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట

- ఇక్కడ ప్రతి కార్యకర్త ఒక సైనికుడు.. పరిటాల శ్రీరామ్

- పండుగ వాతావరణంలో పార్టీ కార్యాలయం ప్రారంభం

ధర్మవరం, ఆగస్టు 28 ప్రభాతవార్త

పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం అంటే.. తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని గాంధీ సర్కిల్‌లో టిడిపి కార్యాలయాన్ని ఆయన పున:ప్రారంభించారు. గతంలో ఇక్కడున్న పార్టీ కార్యాలయాన్ని పలు కారణాలతో మరో చోటికి మార్చారు. తాజాగా పాత భవనంలో పార్టీ కార్యకలాపాలు ప్రారంభించారు. బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి శ్రేణులు పెద్ద ఎ

03ATP28_03ATP28.qxd 28-08-2024 PM 10:54 Page 1

సమయపాలన మార్చాలని డివిజనల్ మేనేజర్‌కు వినతి

డివిజనల్ మేనేజర్ నరేంద్రకు వినతిపత్రం అందజేస్తున్న శరత్‌కుమార్‌రెడ్డి

కదిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త

ధర్మవరం-నర్సపురం ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణ సమయాల్లో మార్పులు చేయాలని బుధవారం విజయవాడ దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలో డివిజనల్ మేనేజర్ నరేంద్ర పాటిల్‌కు బిజెపి కిసాన్ మోర్చ ఆర్గానిక్ స్టేట్ కన్వీనర్‌చింతా శరత్‌కుమార్‌రెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. సత్యసాయి జిల్లా ధర్మవరం నుంచి నర్సాపురం వరకు దక్షిణ మ ధ్య రైల్వే ట్రైన్ నెంబర్ 17247/48 ధర్మవరం, కదిరి, మదనపల్లి, పీలేరు, తిరుపతి, ఒంగోలు, విజయవాడ మీ దుగా వెళ్తుందన్నారు. ఈ రైలు ఈ ప్రాంత ప్రజలకు రాజధానితో అనుసంధానం చేయడంతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉందన్నారు. చాలా మంది విద్యార్థులు వ్యాపారస్తులు రాజధాని ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నందున, రైలు సమయపాలన మార్పు చేయాలన్నారు. ధర్మవరంలో మధ్యాహ్నం 2:20 గంటలకు బయల్దేరి విజయవాడలో అర్ధరాత్రి 1:40 గంటలకు చేరుతున్నందున చాలా మంది అర్ధరాత్రి కావడంతో అక్కడ ఇబ్బందిపడుతున్నారన్నారు. ఈ రైలు సమయంలో కొంత మ ార్పు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నా రన్నారు. ధర్మవరం నుంచి బయల్దేరే సమయంలో 5 గంటలకు పెంచితే విజయవాడకు చేరుకునే సమయంకు ఉదయం 4:00 గంటలకు సమయం ఉంటుందని ఈ విషయం దృష్టిలో ఉంచుకుని రైల్వే డివిజన్ మేనేజర్ ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు సమయ పాలన మార్చాలని ఆయన కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

- జిల్లా మలేరియా అధికారి డా.కెసికె నాయక్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మలేరియా అధికారి డా.కెసికె.నాయక్

కదిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త

మున్సిపల్ సిబ్బంది సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండే విధంగాఎ ప్పటికప్పుడు చర్యలు తసీఉకోవాలని సత్యసాయి జిల్లా మలేరియా అధికారి డా.కెసికె నాయక్, డిపిఎంఓ డా.బాలాజీ నాయక్‌లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్‌కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ కిరణ్‌కుమార్‌తో కలిసి మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిచోటా వర్షాలు ఎక్కువగా పనడి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, దీంతో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా, వంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయన్నారు. మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, కలిసి కట్టుగా శ్రమించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, దోమల నివారణకు ప్రతి వీధిలోనా ఫాగింగ్ చేయడంతోపాటు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా రంగనాయకులు

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 28, ప్రభాతవార్త

రంగనాయకులు

ఓడీసి మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా రంగనాయకులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ అనంతాచారి ఆనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు చేయించుకుంటున్నారు. దీంతో ఫౌర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా నల్లమాడలో పనిచేస్తున్న రంగనాయకులకు ఓడీసి తహశీల్దార్‌గా అదనపు బాధ్యతలను ఉన్నతాధికారులు అప్పగించారు. తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రంగనాయకులును డీటీ జాకీర్‌హుసేన్, విఆర్ఓ నరసింహులు, నాగరాజు, సుధాకర్, లోకేశ్వరి, శ్రీలత, సిఓ విశ్వనాథ్‌రెడ్డి తదితరులు కలసి శుభాకాంక్షలు తెలియచేశారు.

హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన

అంగన్‌వాడివర్కర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యల్లనూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్యఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ లక్ష్మినారాయణ బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడివర్కర్లకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి ఎలా వస్తుంది. ఎలా రాదు, ఒకవేళ హెచ్ఐవి పాజిటీవ్ అయితే ఏఆర్‌టి మందులు తీసుకుని వైరస్ నుండి పూర్తిగా కోలుకుని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చన్నారు. అంగన్‌వాడివర్కర్లు హెచ్ఐవి గురించి అవగాహన కలిగి వుండాలన్నారు. యువత చెడు సావాసం చెడు మాద్యమాల పట్ల అప్రమత్తంగా వుండి హెచ్ఐవి బారిన పడకుండా జీవితాన్ని కాపాడుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజమణి, విజయలక్ష్మి, ఉమాదేవి, ఈశ్వరమ్మ, రుక్మిణీదేవి, శివపార్వతి, హైమావతి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గోడపత్రికలను విడుదల చేసి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు.

వృద్ధాశ్రమానికి టివి వితరణ

యాడికి, ఆగస్టు 28 ప్రభాతవార్త

వృద్ధాశ్రమానికి టివి అందచేస్తున్న అశోక్

మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్రకాలనీలో వున్న అగాపే ఆశ్రమానికి అశోక్ అనే వ్యక్తి బుధవారం టివి వితరణ చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. ఆశ్రమంలో వృద్ధులు ఆధ్మాత్మిక భావనలను రేకెత్తించే భక్తి పాటలతో పాటు వివిధ కార్యక్రమాలు వీక్షించేందుకు వీలుగా వుంటుందన్న ఉద్ధేశ్యంతో టివిని అందచేసినట్లు అశోక్ తెలిపారు. తాను కూడా ఈ ఆశ్రమంలో ఓ సభ్యుడనని చాలా కాలం నుండి ఈ ఆశ్రమంలోనే వుంటున్నానని తాను పోగు చేసుకున్న సొమ్ముతో తనతో పాటు వృద్ధులకు ఉపయోగకరంగా వుంటుందన్న ఉద్ధేశ్యంతో టివి అంద చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అశోక్‌ను ఆశ్రమంలోని వృద్ధులు ప్రత్యేకంగా అభినందించారు.

చిరుధాన్యాలు ఆరోగ్యానికి మంచిది

-రోగాల భారిన పడకుండా ఉండాలంటే చిరుధాన్యాలు పంటలు పెట్టాలి...

చిరుధాన్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్

తనకల్లు, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎర్రబెల్లిలో మంగళవారం చిరుధాన్యాలు వల్ల లాభాలు గురించి వ్యవసాయాధికారి శ్రీహరినాక్ అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్ మాట్లాడుతూ రాగి సాగుతో ఆదాయం, ఆరోగ్యం పదిలం అన్నారు. రాగి పంట సాగు వలన తక్కువ పెట్టుబడి తక్కువ కాలంలో తక్కువ నీటితో మనం పంట పండించి ప్రజలు ఆరోగ్యం కాపాడడమే కాకుండా ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవచ్చని ఎర్రబెల్లి గ్రామస్తులు, ప్రజలకు తెలియజేశారు. రాగిలో కాల్షియం ఎక్కువగా ఉండటం వల్ల ఎముకల పరిపుష్టికి ఉపయోగపడుతుందని, పీచు పధార్థాలు అధిక మోతాధులో ఉండటం మూలంగా వీటిని తింటే ఊబకాయం తగ్గుతుందన్నారు. వీటిని ఆహారంగా తీసుకోవడం వల్ల చెక్కర సంబంధిత వ్యాధులు కూడా రైతులకు రాకుండా ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా బి-కాంప్లెక్స్ సంబంధించిన విటమిన్లు కూడా అన్ని రకాలుగా శరీరానికి అంది రైతులు ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో దోహదపడుతుందన్నారు. రోగనిరోధక శక్తిని పెంచి ప్రజల ఆరోగ్యం కాపాడటానికి ఎంతో దోహదపడుతుందని, కావున రాగితో పాటు ఇతర చిరుధాన్యాలైన కొర్రలు, సాములు, అండ్ కొర్రలు, ఊదలు, అరికలు, జొన్నలు, సజ్జలు వంటి పంటలు పండించి రైతులు ఆదాయం పెంచుకోవడమే కాకుండా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం అర్ధ ఎకరా నుండి ఒక ఎకరా వరకు చిరుధాన్యాలు పండించి వారి యొక్క ఆదాయాన్ని పెంచుకోవాల్సిందిగా రైతులకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీహరినాయక్, జనజాగృతి సంస్థ ప్రతినిధులు, జిల్లా వనరుల కేంద్రం నుండి నసావుల్లా, ఏడిఏ, అబ్దుల్ అలీ, శశిధర్‌రెడ్డి, ఏఓలు పాల్గొన్నారు.

మధ్యాహ్న బోజనం మెనూ ప్రకారం పాటించకపోతే చర్యలు తప్పవు

-ఉపాధ్యాయులు బడి సమయంలో మొబైల్ ఫోన్ వాడితే చర్యలు

-ఎంఈఓ గోపాల్‌నాయక్

నంబులపూలకుంట, ఆగస్టు 28, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఇందిరా కాలనీలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈఓ గోపాల్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. విధ్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం పాటించాలని,అలా పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ గోపాల్‌నాయక్ ఉపాధ్యాయులకు, ఏజెన్సీ వారికి హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు పాఠశాలలో ఉండేటట్లు చూడాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు. విరామ సమయంలో విద్యార్థులు ఆడటానికి సమయం కేటాయించాలని, ఉపాధ్యాయులు మొబైల్ ఫోన్ ఎక్కువగా వాడకూడదని, విద్యార్థుల మీద శ్రద్ధ వహించాలని తెలిపారు.

నేడు యల్లనూరులో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పర్యటన

యల్లనూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ గురువారం యల్లనూరులో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా యల్లనూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భవతులకు నిర్వహించనున్న సామూహిక శ్రీమంతం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజమణి తెలిపారు. కావునా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

శ్రీ సత్యసాయి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పథకానికి బడ్జెట్ కేటాయించాలి

- పామిడిలో శ్రీ సత్యసాయి నీటి సరఫరా కార్మికుల సమ్మె

సమ్మె చేస్తున్న శ్రీ సత్యసాయి కార్మికులు.

పామిడి, ఆగస్టు 28 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి నీటి సరఫరా కార్మికులకు ఉద్యోగ భద్రతను కల్పిస్తూ త్రాగునీటి పథకానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని శ్రీ సత్యసాయి నీటి సర ఫరా కార్మికులైన ఐఎఫ్‌టియూ నాయకులు కృష్ణమాచారి, నాగభూషణం, బాషా, రామాంజనేయులు, సాంబశివ, చంద్ర డిమాండ్ చేశారు. కార్మికుల స మస్యలను పరిష్కరించాలంటూ శ్రీ సత్యసాయి పంప్‌హౌస్ వద్ద ఐఎఫ్‌టియూ నాయకులు చేపట్టిన సమ్మె బుధవారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 6 నెలలుగా వేతనాలను చెల్లించక పోవటం కారణంగా కుటుంబ పోషణ, పిల్లల చదువు భారంగా మారిందని వాపోయారు. పలుమార్లు గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళామని తెలియజేస్తూ మేము సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ స్పందన కరువైందన్నారు. కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేస్తూ పెండింగ్‌లో ఉన్నటువంటి బకాయిలను వెంటనే చెల్లించి ఈపిఎఫ్, ఇఎస్ఐ కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. వేతనం లేనిదే దినసరి విధులు నిర్వర్తించలేని దుస్థితి నెలకొందని అందువల్ల తప్పనిసరి పరిస్థితుల్లో ఈనెల 22వ తేది నుండి నిరవదిక సమ్మెకు వెళ్ళామంటూ డిమాండ్లను పరిష్కరిస్తూ కార్మికుల అభ్యున్నతికి పాటుపడాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

తాడిపత్రిరూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

తాడిపత్రి శివారులోని కడపరోడ్డులో వున్న అర్జాస్ స్టీల్ ప్లాంట్ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రతాప్ (18) అనే యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని బోడాయిపల్లి గ్రామానికి చెందిన ప్రతాప్ మోటర్‌సైకిల్‌పై వస్తుండగా ప్రమాదవశాత్తు కారు ఢీ కొంది. ఈ సంఘటనలో ప్రతాప్ అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన సంఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమోదులో తారుమారు..రైతుల మధ్య తకరారు..!

మొదటిపేజీ తరువాయి...

పలుచోట్ల ఇలా..!

!!యాడికి మండలం చందన మజారాలోని సర్వే నంబరు 719లోని 1.50 ఎకరాలను అదే గ్రామానికి చెందిన ఆకుతోట సంజీవనాయుడు కుటుంబం

పొలం చూపిస్తున్న బాధితురాలు

సాగు చేసుకుంటోంది. 70 ఏళ్లకు పైగా సాగు చేసుకుంటున్న ఈ భూమి అతనికి వారసత్వంగా సంక్రమించింది. నేటికీ సంజీవనాయుడి కుటుంబమే సదరు భూమిలో వ్యవసాయం చేసుకుంటూ అనుభవిస్తోంది. కానీ ఇందులో 0.42 సెంట్లు మాత్రమే ఉందని, మిగిలిన భూమి యాడికి కాలువ భూ సేకరణకు పోయిందని అధికారులు అన్‌లైన్‌లో నమోదు చేశారు. కాలువ భూసేకరణకు పక్కరైతు భూమి సేకరిస్తే మా భూమిలో సెంటు భూమి కూడా పోకపోయినా అధికారులు 1.08 ఎకరాల భూమిని ఆన్‌లైన్‌లో తొలగించడం అన్యాయమని, 2022 నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని బాధితురాలు సరస్వతి కన్నీటి పర్యంతమవుతోంది. భూమికి సంబంధించిన అన్ని దస్త్రాలు ఆధార సహితంగా కలిగి అనుభవ సాగులో ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో తొలగించడంతో ప్రభుత్వ ప్రోత్సాహాలు గాని, బ్యాంకు రుణాలు గాని పొందలేక అవస్థల పాలవుతున్నామని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది. వాస్తవంగా భూసేకరణ చేసిన పక్కరైతు పొలం విస్తీర్ణం తగ్గించి మా పొలం వివరాలు యథావిధిగా నమోదు చేయమని అధికారులను ప్రాధేయపడినా ప్రయోజనం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది. అధికారుల నిర్లక్ష్యాన్ని భరించలేక తన కొడుకు లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది.

!!యాడికి మండలం వీరారెడ్డిపల్లికి చెందిన కేశవరెడ్డికి కమలపాడు రెవెన్యూలో సర్వే నంబరు 702-సిలో అనువంశికంగా వచ్చిన 4.38 ఎకరాల భూమి ఉంది. ఆన్‌లైన్‌లో ఈ వివరాలు నమోదు చేసినప్పుడు

వీరారెడ్డిపల్లిలో బాధితురాలు గీతాంజలికి చెందిన భూమి

రెవెన్యూ అధికారులు 2.24 ఎకరాలను మిగులు భూమిగానూ, 2.14 ఎకరాల భూమిని ఇతరుల పేరు మీద నమోదు చేశారు. విషయం తెలుసుకున్న బాధితుడు కేశవరెడ్డి తన వద్దనున్న అన్ని ఆధారాలను తీసుకొని రెవెన్యూ అధికారులతో మొరపెట్టుకున్నాడు. మిగులు భూమిగా నమోదు చేసిన 2.24 ఎకరాలను భాగపరిష్కారంలో భాగంగా కేశవరెడ్డి కూతురు గీతాంజలి పేరున ఆన్‌లైన్‌లో నమోదు చేసి పాసు పుస్తకం మంజూరు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. రెవెన్యూ అధికారులు ఇతరుల పేరున నమోదు చేసిన 2.14 ఎకరాల భూమి గురించి అడిగితే స్పందించడం లేదు. సంబంధం లేని వ్యక్తులకు ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేశారని అడిగితే అధికారుల నుంచి సమాధానమే కరవైంది. 2014 నుంచి రెవెన్యూ అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. చేసేది లేక వీరు కూడా లోకాయుక్త తలుపులు తట్టారు.

ఇలా చెప్పుకుంటూ పోతే యాడికి మండల రెవెన్యూ అధికారుల తప్పుల కుప్పలు చాంతాడంత పరుచుకున్నాయని చెప్పవచ్చు. తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఏళ్ల తరబడి యాడికి రెవెన్యూ కార్యాలయం చుట్టూ చాలా మంది రైతులు నిత్యం తిరుగుతూనే ఉన్నారు. చట్టంలో ఉన్న సౌలభ్యాన్ని వినియోగించుకుంటూ బాధితులకు ఎండార్స్‌మెంట్ ఇచ్చేసి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు రెవెన్యూ అధికారులపై వినిపిస్తున్నాయి. సాంకేతికతను సాకుగా చూపి కూడా చాలా సమస్యలను అధికారులు అపరిష్కృతంగా వదిలేస్తున్నారనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. భూముల ధరలు చుక్కలనంటుతున్న నేపథ్యంలో హక్కుదారులు తమ భూములను కాపాడుకునేందుకు ఆపసోపాలు పడాల్సి వస్తోంది.

ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు యాడికి మండలంలో అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యలపై దృష్టిసారించి పరిష్కారం చూపాలని పలువురు రైతులు కోరుతున్నారు.

టమోటా రైతులకు సబ్సిడీలు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి...

వంటి రకాల విత్తనాన్ని సబ్సిడీపై అందించాలని, అలాగే స్టేకింగ్ పద్ధతిలో టమోటా సాగు చేసేందుకు రాయితీలు ఇవ్వాలన్నారు. మరోవైపు మల్చింగ్ షీట్‌పై కూడా రాయితీలు పెంచాలన్నారు. సాహో వంటి రకాల ఢిల్లీ, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో భారీ డిమాండ్ ఉందన్నారు. కర్రల పద్ధతిలో టమోటా సాగుచేస్తే.. ఆరు నెలలపాటు పంట కాలం ఉంటుందని, ధరలు హెచ్చు తగ్గులు ఉన్నా.. రైతులు తట్టుకుంటారన్నారు. క ర్రలు, దారం సబ్సిడీపై ఇస్తే.. టమోటా రైతులకు చాలా వరకు పరిష్కారం చూపినట్టవుతుందన్నారు. మరోవైపు గత వైసీపీ పాలనలో రేషన్ డీలర్లు బఫర్‌ని ఎక్కువగా చూపడం వలన ప్రస్తుతం తక్కువ రేషన్ డీలర్లకు అందుతోందన్నారు. దీని వలన పేదలకు అన్యాయం జరుగుతోందన్నారు. 70 నుంచి 90 క్వింటాళ్ల వరకు కోత పడటం వలన పేదలకు రేషన్ అందడం లేదన్నారు. అందుకే బఫర్‌ని జీరో చేసి బియ్యాన్ని డీలర్లకు ఇవ్వాలన్నారు. గతంలో జరిగిన రేషన్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రాప్తాడు సమీపంలో పరిశ్రమలు నెలకొల్పడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో వచ్చిన జాకీ లాంటి పరిశ్రమలను నెలకొల్పడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో వచ్చిన జాకీ లాంటి పరిశ్రమలను అప్పటి నాయకులు కమీషన్ల కోసం వెల్లగొట్టారన్నారు. ఇప్పుడు పరిశ్రమలు తీసుకొచ్చి.. ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు అనంతపురం, రాప్తాడు ఆత్మకూరు మండలాల త్రాగునీటి పథకం పనులు మధ్యలోనే ఆగిపోయాయన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వలన పనులు నిలిచిపోయాయన్నారు. బిల్లులు త్వరితగతిన చెల్లించి, పథకం పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అంశాల మీద కలెక్టర్,జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కచ్చితంగా అన్ని అంశాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత :

అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్‌తో ఎమ్మెల్యే పరిటాల సునీత మర్యాద పూర్వకంగా బేటి అయ్యారు. ఇటీవల ఎస్పీ చార్జ్ తీసుకున్న నేపథ్యంలో ఆమె ఎస్పీని జిల్లా పోలీస్ కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలు, ఇతర వాటి గురించి చర్చించారు. తమ ప్రాంతం ప్రశాంతంగా ఉండాలని, లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నా తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఆమె చెప్పారు. గతంలో నమోదు చేసిన అక్రమ కేసులు, పోలీసుల ద్వారా ఇబ్బంది పెట్టిన అంశాలను కూడా సునీత ఎస్పీకి వివరించారు. పోలీసులు నిష్పక్షపాతంగా పని చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీటిపై ఎస్పీ కూడా సానుకూలంగా స్పంద ఇంచారు. ఎప్పుడు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావచ్చన్నారు.

దోమలు వ్యాప్తి చెందకుండా అబెట్ మందు పిచికారి చేయాలి

- తరిమెల వైద్యాధికారి శంకర్‌నాయక్

అబేట్ మందు పిచికారి చేస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 28 ప్రభాతవార్త

దోమలు వ్యాప్తి చెందకుండా అబెట్ మందు పిచికారి చేయా లని తరిమెల పిహెచ్‌సి డాక్టర్ శంకర్ నాయక్ తెలిపారు. బుధవారం తరిమెలగ్రామంలో ఆరోగ్య సిబ్బంది, సచివాలయ కార్యదర్శిలతో కలిసి గ్రామంలో దోమలు వ్యాప్తి చెందకుండా మురికి కుంటలు, నీరు నిల్వ ఉన్న స్థలాల్లో లా ర్వా ఉత్పత్తి కాకుండా నివారణకు అబెట్ మందు స్ప్రే చేయించారు. కాలు వలు తాగు నీటి టా ్యంకుల్లో బ్లీచింగ్ పౌడర్ కలపాలని పంచాయితీ కార్య దర్శికి తెలిపారు. అనంతరం డాక్టర్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. డయేరి యా, మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ గంగాధర్, అశ్వర్థనారాయణ, నాగమ్మ, విజయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు నాగరాజు, మమత, సచివాలయ కార్యదర్శి గోవిందరాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్యాంకర్‌తో నీటి సరఫరా

ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగలగు డ్డం గ్రామంలో నీటి సమస్య ఏర్పడటంతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు బు ధవారం గ్రామానికి చెందిన రాఘవేంద్ర పొలం నుంచి బేల్దారి ఆదినారాయణ, పద్మనాభయ్య, వినోద్‌లు గ్రామస్తులకు మంచి నీటిని సరఫరా చేశారు.

సిఐ కౌలుట్లయ్యను కలిసిన టిడిపి నేతలు

సిఐ కౌలుట్లయ్యకు పూల బొకేను అందిస్తున్న టిడిపి నేతలు

శింగనమల, ఆగస్టు 28 ప్రభాతవార్త

ఇటీవల శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిం చిన కౌలుట్లయ్యను, నార్పల ఎస్ఐ సాగర్‌ను బుధవారం శింగ నమల టిడిపి నాయకులు మ ర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, టిడిపి సీనియర్ నాయకులు సి.వెంకటేష్, జడేజా, ఎం.శంకర్‌నారాయణ, ఎరిస్వామి, ఆర్మి జీలాన్, నరసింహా, మాసుల్‌ప్రకాష్, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఆప్తుల ఇళ్లపై ఈడీ సోదాలు

బళ్లారి, ఆగస్టు28, ప్రభాతవార్త

నగరంలో మాజీ మంత్రి బి.నాగేంద్ర ఆప్తులకు చెందిన ఇళ్లపై ఈడీ అధికారుల బృందం బుధవారం ఉదయాన్నే ఆకస్మికంగా సోదాలు చేపట్టింది. మహర్షి వాల్మీకి అభివృద్ధి సంస్థకు చెందిన కోట్లాది రూపాయల నిధుల మళ్లింపు కేసుకు సంబంధించి ఇప్పటికే మాజీ మంత్రి నాగేంద్రను ఈడీ అధికారులు అరెస్టు చేసి జైలుకు పంపిన విషయం విధితమే. తాజాగా బళ్లారిలో నాగేంద్ర ఆప్తుల ఇళ్లపై దాడులు జరిపి సోదాలు చేపట్టింది. నాగేంద్ర పీఏలుగా ఉన్న కస్తూరి నాగరాజ్, విజయ్‌కుమార్, చేతన్‌లను విచారించి నోటీసులు జారీ చేసి పిలిచినప్పుడు తిరిగి విచారణకు హాజరుకావాలని సూచించింది. బుధవారంనాడు మళ్లీ ఈడీ అధికారులు బళ్లారికి చేరుకుని వేకువజామునే నాగేంద్ర ఆప్తులుగా ఉన్న ఎర్రిస్వామి, ఈరన్న, అల్లాబకాష్ ఇళ్ల వద్దకు చేరుకుని, సోదాలు నిర్వహించారు. చార్జ్‌షీట్ దాఖలుకు ముందు బళ్లారిలో ఈడీ అధికారులు సందడి చేయడం కుతూహలం రేకెత్తించింది. ఈ ముగ్గురి ఇళ్లపై సోదాలు జరిపిన అధికారులు వివిధ డాక్యుమెంట్లు, ఆస్తిపాస్తులకు సంబంధించిన దాఖలా పత్రాలు స్వాధీన పరుచుకున్నట్లు తెలిసింది. దీంతో మిగిలిన ఆప్తుల్లో టెన్షన్ మొదలయ్యింది.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మడకశిర రోడ్, పుష్పాంజలి థియేటర్ ఎదురుగా - అగళి - 515311

చరాస్తి యొక్క అమ్మకపు ప్రకటన

చరాస్తి వివరాలు : ఆంధ్రప్రదేశ్ - 515311, శ్రీ సత్యసాయి జిల్లా (పూర్వం అనంతపురం జిల్లా)

అగళి మండలం పరసాంబూది గ్రామ పంచాయతీకి చెందిన పి.మంజునాథ్, S/o పాండురంగప్ప, 5-97, పరసాంబూది విలేజ్ & పోస్టు అయినటువంటి ఇతను కర్ణాటక బ్యాంకు నందు వ్యక్తిగత అవసరాల నిమిత్తం కారు (Shift Desire 2018 Model) రుణము రూ.6,35,301/- పొంది ఉండినారు. సదరు ర

04ATP28_04ATP28.qxd 28-08-2024 PM 10:41 Page 1

మారెమ్మ తల్లి ఆలయాన్ని ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తన మాతృమూర్తి జ్ఞాపకార్థం విడపనకల్లు మండలం గణేకల్లు గ్రామంలో మారెమ్మ తల్లి ఆలయాన్ని బుధవారం ప్రారంభించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ తల్లి స్వగ్రామమైన గణేకల్లులో ఆమె జ్ఞాపకార్థం నూతనంగా నిర్మించిన మారెమ్మ గుడిలో మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టను తన చేతుల మీదుగా జరిపించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా జరిగిన ప్రాతకాల పూజ, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, హోమాలు, పూర్ణాహుతి, ప్రాణ ప్రతిష్ట, కక్ష్యాగ్ని జ్వాల, బలి, దర్శనం, మహామంగళహారతి, కంకణ విసర్జన వంటి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజల ందరిపై ముఖ్యంగా ధర్మవరం ప్రజలపై మారెమ్మ తల్లి కృపాకటాక్షాలు ఉండా లని, ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించేలా దీవిం చాలని అమ్మవారిని ప్రార్థిం చారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తాదులకు ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలి యజేశారు. ఈ కార్యక్ర మం లో ధర్మవరం నియోజ కవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్ ధాన కార్యదర్శిచిలకం మ ధుసూధన్‌రెడ్డి, గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరామ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మారెమ్మ తల్లి ఆలయాన్ని ప్రారంభిస్తునన మంత్రి సత్యకుమార్ యాదవ్

వేణుగోపాలస్వామి బ్రహ్మరథోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

అమరాపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం దక్షిణగొల్లహట్టిలో జరిగిన శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మరథోత్స వంలో మాజీ మంత్రి, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి పాల్గొని విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీకృష్ణయాదవ సంఘం సభ్యులు, వేదపండితులు నరసింహబట్టర్, హరీష్‌బట్టర్ ఆధ్వర్యంలో స్వామివారి ప్రసాదాన్ని అందచేశారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ జగత్తును రక్షించడానికి శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించారని ఆయన సేవలో ఈ మానవ జన్మ పునీతం కావాలన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా తమ్మడేపల్లిలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో కూడా పాల్గొని స్వామివారికి విశేషపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురుమూర్తి, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఈరన్న, యాదవ సంఘం అధ్యక్షులు లింగన్న, దేవరాజు, ఈరన్న, చిత్రశేఖర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు. తమ్మడపల్లిలో శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు శివలింగప్ప ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రథోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి రఘు వీరారెడ్డి

దులీప్‌ట్రోఫీ నిర్వహణ కోసం చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

- దులీప్ ట్రోఫీ వేదికైన స్థానిక ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్‌ను సందర్శించిన ఎస్పీ
- ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులతో భద్రతా ఏర్పాట్లపై చర్చించిన ఎస్పీ

అనంతపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త ప్రతినిధి

దులీప్ ట్రోఫీ నిర్వహణ కోసం చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పి.జగదీష్ బుధవారం పరిశీలించారు. స్థానిక ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్ మైదానంలో సెప్టెంబర్ 5 నుంచి సెప్టెంబర్ 22వ తేది వరకు జాతీయ స్థాయి దులీప్‌ట్రోఫీ జరుగుతున్న విషయం తెలిసిందే. భారత దిగ్గజ క్రికెట్ ఆటగాళ్లు పాల్గొంటుండడంతో అదే స్థాయిలో భద్రతా ఏర్పాట్లకు జిల్లా పోలీసుశాఖ జిల్లా యంత్రా ంగంతో కలిసి చేపడుతోంది. ఈ నేపథ్యంలో ఎస్పీ ఆర్డిటి మైదానాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులతో కలిసి భద్రతా ఏర్పాట్లపై చర్చిం చారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ టోర్నీలో ఎలాంటి భద్రతాపరమైన లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లా ఎస్పీతో పాటు ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంఘోఫెరర్, ఆంధ్రక్రికెట్ అసోషి యేషన్ ప్రతినిధులు, రాప్తాడు సిఐ శ్రీహర్ష, దులీప్ ట్రోఫీ కార్యనిర్వహక కార్యదర్శి షాబుద్దీన్, ఆర్డిటి డైరెక్టర్ సాయికృష్ణ, ఏసిఏ వెన్యూ మేనేజర్ ఆదిత్య వర్మ, జిల్లా క్రికెట్ అసోషియేషన్ కార్యదర్శి మధు ఆచారి తదితరులు వెళ్లారు.

స్థానిక ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్‌ను సందర్శిస్తున్న ఎస్పీ

విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, ఆగస్టు 28 ప్రభాతవార్త

విద్యార్థులు ఉద్యోగ అన్వేషణ కాకుండా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జేఎన్‌టియుఏ ఇన్‌చార్జ్ విసి సుదర్శన్‌రావు సూచించారు. జేఎన్‌టియుఏ ఆడిటోరియంలో బుధవారం స్టూడెంట్ క్లబ్ కార్యక్రమాన్ని ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా.మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌చార్జ్ విసి సుదర్శన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల విద్యార్థుల లక్ష్యం నిర్దేశించుకోవడమే కాకుండా వారిలోని ప్రతిభను వెలికితీయడం, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడం, టీం బిల్డింగ్ ఆర్గనైజేషన్స్ నైపుణ్యాలు పెంపొందించడంతోపాటు పాఠ్య కార్యకలాపాలను అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉద్యోగం కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి, సృష్టించే విధంగా ఆలోచనలతో ముందుకు ఎదగాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తగా ఎది గేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని యూనివర్సిటీ నుంచి ప్రోత్సాహాన్ని అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సావనీర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

సదస్సును ప్రారంభిస్తున్న జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు

శ్రీకృష్ణాష్టమి ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కంబదూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త

కంబదూరు మండలం జక్కిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముగింపు వేడుకలకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆయన శ్రీకృష్ణుని విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు నృత్యం చేసి అందరినీ అలరించారు. ఎమ్మెల్యేతోపాటు భక్తులకు శ్రీకృష్ణ ఉత్సవ కమిటీ సభ్యులు తర్థీ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే అమిలి నేని గ్రామస్తులతో పలు అర్జీలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రజలు సమస్యల పరిష్కారం కోసం పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కుందుర్పిలో దుర్గామాత విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కుందుర్పి, ఆగస్టు 28 ప్రభాతవార్త

కుందుర్పి మండల కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న దుర్గామాత విగ్రహ ప్రతిష్టలో గ్రామస్తుల ఆహ్వానం బుధవారం దుర్గామాత విగ్రహ ప్రతిష్టలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు. అదే విధంగా ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, కార్యకర్తలు, గ్రామస్తులు, స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు దుర్గామాతను దర్శించుకుని తీర్థప్ర సాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోరే పల్లిమల్లికార్జున, మండల కన్వీనర్ ధనుంజయ, టిడిపి దళిత సీనియర్ నాయకుడు ఓబయ్య, ఎక్స్‌వైస్ ఎంపిపి రవి, ఎస్.శ్రీని వాసులు, టౌన్ కన్వీనర్ రంగనాథ్, ఎక్స్ ఎంపిటిసి నాగేంద్ర, రామ్మూర్తి నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

తుంగభద్ర జలాశయంలో 88.755 టీఎంసీల నీరు

- ఇన్‌ఫ్లో 30,394 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 15,137 క్యూసెక్కులు

ఉరవకొండ, ఆగస్టు 28 ప్రభాతవార్త

కర్నాటక రాష్ట్రంలోని తుంగభద్ర జలాశయంలో 88.755 టీఎంసీల నీరు నిలువ ఉంది. డ్యాం పూర్తి సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1628.56 అడుగుల మేర నీటిమట్టం కొనసాగుతోంది. డ్యాంకు 30,394 క్యూసెక్కుల నీటి ఇన్‌ఫ్లో ఉండగా, 15,137 క్యూసెక్కుల నీటి అవుట్‌ఫ్లో కొనసాగుతోంది. గత ఏడాది ఈ సమయానికి డ్యాంలో 79.101 టీఎంసీల నీరు నిల్వ ఉండగా కేవలం 220 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే కొనసాగిందని అధికారులు తెలిపారు.

తుంగభద్ర జలాశయం

కార్యకర్తలు విధినిర్వాహణలో సమయపాలన తప్పనిసరి

- ఐసిడిఎస్ సిడిపిఓ డిల్లీశ్వరి

పామిడి, ఆగస్టు 28 ప్రభాతవార్త

అంగన్‌వాడి కార్యకర్తలు విధి నిర్వాహణలో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఐసిడిఎస్ సిడిపిఓ డిల్లీశ్వరి ఆదేశించారు. పట్టణంలోని అంబేద్కర్ భవనం నందు బుధవారం ఐసిడిఎస్ గుత్తి ప్రాజెక్టు పామిడి, ఎద్దులపల్లి సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ డిల్లీశ్వరి మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో కార్యకర్తలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ ఉండాలని తెలియజేస్తూ చిన్నారులు, గర్భనీలు, బాలింతల సంఖ్యను రిజిష్టర్ నందు నమోదు నమోదు చేసి వారికి పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. విధినిర్వాహణలో సమయ పాలన పాటించకుండా పౌష్టికాహార పంపిణీలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు. సూపర్‌వైజర్లు లక్ష్మి నారాయణమ్మ, రామలక్ష్మి, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసిడిఎస్ సిడిపిఓ డిల్లీశ్వరి

వికలాంగుల హక్కులకోసం పోరాడుతాం

బుక్కరాయసముద్రం, ఆగస్టు 28 ప్రభాతవార్త

వికలాంగుల హక్కుల కోసం అనునిత్యం పోరాతామని సామ్రాట్ కేబి మదు,ఎం ఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజి అన్నారు. ఎంఆర్‌పి ఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుదవారం బుక్క రాయసముద్రం మండల కేంద్రం లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విలాంగుల హక్కల పోరాట సమితి 18వ ఆవిర్భా వ దినోత్స వం ఘనంగ నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ వికలాంగుల కోసం 75 రూపాయలు పెన్షన్ 200 మాత్రమే ఇస్తున్న పెన్షన్ రాష్ట్రంలో వికలాంగుల సంఘాలు ఏర్పాటు చేసి వికలాంగుల సమస్యలను ప్రభుత్వానికి తెలిజేసి ప్రజాప్రతినిదుల పై ఒత్తిడి తీసుకొచ్చి 500 నుండి 1500లు వరకు మెదటి ఆతరువాత 3000 వేల నుంచి 6000 వేలు, ఇప్పుడు ఏకంగా 10,000,15000 వరకు పెంచడం జరి గిందన్నారు. వాటితోపాటు వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తిచేయాల ని,విలాంగు రక్షణచటాన్ని,ఆరోగ్యశ్రీ పథకం వర్తించే ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని ప్రభుత్వన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు విఎహె చ్‌పి ఎస్ రాష్ట్ర అదికార ప్రతినిది పెద్దన్న,మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వతంత్రకు మారి,నిషార్ అహమ్మద్,ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు నాగరాజు,తోపాటు అనుబంద సంఘాల నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

వికలాంగుల ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

వయోవృద్ధుల సంక్షేమం కోసం అధికారులు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 28 ప్రభాతవార్త

వయోవృద్ధుల సంక్షేమం కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనం తపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా వయో వృద్ధుల సంక్షేమంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో వయోవృద్ధుల సమస్యల కోసం ఒక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని పోలీసుశాఖ వారిని ఆదేశించారు. అలాగే ఆర్టీసి, ప్రైవేటు బస్సుల్లో వయోవృద్ధుల కోసం సీటును కేటాయించాలని అలా కేటాయించిన సీట్లలో వారిని మాత్రమే కూర్చునే విధంగా దానిని అమలు చేసే విధంగా చూడాలన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక ఒపి, ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. మొదటి ప్రాధాన్యత వయోవృద్ధులకు చికిత్స చేసే విధంగా చూడాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీసుల్లో ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. సోమవారం జరిగే గ్రీవెన్స్‌లో కలెక్టర్, ఆర్డీఒలు, తహశీల్దార్, మున్సిపాలిటీ కార్పోరేషన్ ప్రత్యేక క్యూల్‌లు ఏర్పాటు చేసి ఇందులో వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వృద్ధాశ్రమం నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వయోవృద్ధుల కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసుకొని వారికి లభించే పథకాలపై మూడు డివిజన్ల పరిధిలో అవగాహన కల్పించాలని, వయోవృద్ధులపై దాడులు, అన్యాయం జరిగితే వారిని మొదటి ప్రాధాన్యతగా న్యాయం చేసేలా చూడాలన్నారు. జిల్లాలోని వయోవృద్ధులు, వికలాంగులు, మహిళలు, పిల్లలు, ఎస్‌సి, ఎస్‌టి బలహీన వర్గాల వారిని ఆదుకునే విధంగా వుండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమా వేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డీఒలు రాణిసు స్మిత, శ్రీనివాసు లురెడ్డి, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి రసూల్, డిఎం హెచ్ ఒ డాక్టర్ ఈబి.దేవి, ఇంటర్మీడియట్ బోర్డు ఆర్‌ఐఒ వెంకట రమణ నాయక్, డిసిహెచ్ ఎస్ పాల్ డాక్టర్ రవికుమార్, పోలీసు కంట్రోల్ రూమ్ సిఐ దేవానంద్, సీనియర్ సిజిటెన్ సభ్యులు ప్రమీలమ్మ, రామిరెడ్డి, గోవింద రాజులు, వెంకటేశులుశెట్టి, కాశీం, ఇబ్రహీం, లక్ష్మినారా యణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

హాజరైన అధికారులు

ధర్మవరం తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట

- ఇక్కడ ప్రతి కార్యకర్త ఒక సైనికుడు.. పరిటాల శ్రీరామ్ - పండుగ వాతావరణంలో పార్టీ కార్యాలయం ప్రారంభం

ధర్మవరం, ఆగస్టు 28 ప్రభాతవార్త

ధర్మవరం అంటే.. తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని గాంధీ సర్కిల్‌లో టిడిపి కార్యాలయాన్ని ఆయన పున:ప్రారం భించారు. గతంలో ఇక్కడున్న పార్టీకార్యాలయాన్ని పలు కారణాలతో మరో చోటికి మార్చారు. తాజాగా పాత భవనంలో పార్టీ కార్యకలా పాలు ప్రారంభించారు. బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం ప్రారంభం అనంతరం, క్యాడర్‌కు శ్రీరామ్ దిశ నిర్దేశం చేశారు. ఇక నుంచి పార్టీ మరింత బలోపేతం అయ్యే విధంగా మనం పని చేద్దామని పిలుపునిచ్చారు. మనం అధికారంలో ఉన్నప్పుడు మనపై బాధ్యత ఇంకా ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలకు మనం అందిం చాల్సి ంది ఇంకా ఎక్కువగా ఉంటుందన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా పట్టణం నడి బొడ్డున పరాష్ట కార్యాలయాన ఇన ప్రారంభించామన్నారు. ధర్మవరం మొదటి నుంచి తెలుగుదేశ ంపార్టీకి బలమైన ప్రాంతమని, పార్టీ ఎంత కష్టంలో ఉన్నా కార్యకర్తలు సైనికులుగా పని చేశార న్నారు. ముఖ్య ంగా 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇక్కడ పార్టీచాలా సంక్షోభాన్ని చూసిందని, మీ అందరి సహకారంతో మళ్లీ ఇక్కడ పూర్వ వైభవం తెచ్చా మన్నారు. పార్టీ కోసం కష్ట పడ్డ ఏ ఒక్క కార్యకర్తని, నాయ కున్ని మర్చి పోమని, ప్రతి ఒక్కరికి తగిన విధంగా న్యాయం చేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పరిటాల శ్రీరామ్

ఘనంగా విహెచ్‌పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవం

- ముఖ్య అతిథిగా విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

2007 ఆగస్టు 28న విశాఖపట్నంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో విహెచ్‌పిఎస్ కమిటీని స్థాపించడం జరిగిందని ఆనాడు ఎన్నో ప్రభుత్వాలు మారినా వికలాంగుల జీవితాలు మాత్రం మారలేదని వికలాంగుల పెన్షన్ 75 రూపాయలు మాత్రమే ఇచ్చే వారని ఇళ్లలో కూడా వికలాంగుల పట్ల చిన్న చూపు ఉండేదని సమాజంలో వికలాంగులపట్ల ఏ మాత్రం గౌరవం ఉండేది కాదని ఇలాంటి వాటిని గుర్తించిన మందకృష్ణ మాదిగ ఆనాడు విహెచ్‌పిఎస్ అనే ఒక కమిటీని స్థాపించి వికలాంగులకు ఆత్మగౌరం కోసం వికలాంగులకు గుర్తింపు తీసుకురావడానికి దాదాపుగా వికలాంగుల కోసం నాలుగు నెలలపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి నియోజకవర్గంలో ప్రతి మ ండలంలో అన్ని జిల్లాలను తిరిగి వికలాంగులకున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వానికి సమాజానికి తెలిపే విధంగా ఎన్నో ఆందోళనలు నిరసన కార్యక్రమాలు ఛలో హైదరాబాద్‌కు లక్షలాదిగా తరలివచ్చే విధగా ఎన్నో కార్యక్రమలు నిర్వహించామన్నారు. ఇదే నేడు 6వేలు, 10వేలు, 15వేలు తీసుకోవడా నికి కారణమైందన్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సామ్రాట్ మధు, ఎంఆర్‌పిఎస్ మహిళా అధ్యక్షురాలు స్వాతంత్ర్య కుమారి, విహెచ్‌పిఎస్ మహిళ అధ్యక్షురాలు జయమ్మ, విహెచ్ పిఎస్ నాయకురాలు వరాలమ్మ, హుస్సేన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న విహెచ్ పిఎస్ నేతలు

రాష్ట్ర విద్య, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

- పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి విరేంద్ర ప్రసాద్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త

.సెప్టెంబర్ 2, 3, 4, 5 తేదీల్లో అనంతపురం నగరంలో జరుగు పిడిఎస్‌యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను, జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ పిలుపునిచ్చారు. స్థానిక అనంతపురం పట్టణంలో ఎస్‌కె యూనివర్సిటీ రీజిస్టర్ రమేష్‌బాబుచే విడుదలచేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం అనంతపురం నగరంలో యాదవ భవన్‌లో రాష్ట్ర క్లాసులు, జనరల్ కౌన్సిల్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్ర ధాన కార్యదర్శి వీరేంద్రప్ర సాద్, టౌన్ అధ్యక్షులు బండా రు శంకర్, యూనివర్సిటీ నాయకులు తేజ, నరేష్, రాఘవేంద్ర, అభి, ఆంజినేయులు మొదలైన వారు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

వెయ్యి రోజుల సంరక్షణపై అవగాహన సదస్సు - సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల, ఆగస్టు 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ ఉమా శంకరమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు వెయ్యి రోజుల సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపిఓ ఉమా శంకరమ్మ మాట్లాడుతూ.. గర్భిణీగా ఉన్న సమయంలో మంచి ఆహారం, ఆరోగ్య సం రక్షణ, ఐరన్ మాత్రలు తీసుకోవాలని డెలివరీ తర్వాత శిశువుకు గంటలోపు తల్లిపాలను ఇవ్వాలన్నారు. ఆరు నెలలు పూర్తి అయిన తర్వాత మాత్రమే తల్లిపాలతోపాటు అతనపు ఆహారం శిశువులకు అందించాలన్నారు. పెరుగుదల పర్యవేక్షణ గురించి పరిశుభ్రత, అంటు వ్యాధుల నుంచి సంరక్షణపై ఆమె అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలుపుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో వెయ్యిరోజుల సంరక్షణ గురించి తల్లులకు అవగాహన కల్పించాలని సెప్టెంబర్ నెలలో జరిగే పోషకాహారం మాసోత్సవాల గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్లు కౌసల్య, ఉమాదేవి, వాణి, నాగముని, హేమావతి, అన్నపూర్ణ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిడిపిఓ ఉమా శంకరమ్మ

రైతులు అనవసర మందుల పిచికారిని మానుకోవాలి

మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్

శింగనమల, ఆగస్టు 28 ప్రభాతవార్త

.రైతులు అనవసరంగా పురుగు మందుల పిచికారి మానుకోవాలని అలాగే మినిమం రెసిడ్యూస్ లెవెల్ తక్కువ ఉండే లా ఆహార ఉత్పత్తులు ఉత్పత్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలో పొలం బడి కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ మాట్లాడుతూ.. పొలం బడి రైతులు పండించిన పంట ఉత్పత్తులను తిరిగి ఎఫ్‌పిఒ గుత్తి వారు కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అక్కమ మ్మ, సోదనపల్లి విహెచ్ఎ రాజారెడ్డి, గౌతమి పూరి, రైతు ఉత్పత్తి దారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మ